క్లుప్తంగా

ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తానూరు: మండల కేంద్రంలోని మహాలక్ష్మీ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. గ్రామకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పండరి, రాములు, మాధవ్ రావ్ పటేల్, గోవింద్ పటేల్, శివాజీ పటేల్, యోగేశ్, పోశెట్టి, సుభాష్, ఓమాజీ, అశోక్, అర్చకులు సచిన్ పాఠక్ తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, రసాయనశాస్త్ర అధ్యాపకులు రఘునాథ్ ఓజోన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఓజోన్ పొర ప్రాముఖ్యతను గుర్తించిన ఐరాస సెప్టెంబర్ 16ను అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినంగా ప్రకటించిందని పేర్కొన్నారు. అధ్యాపకులు భీంరావ్, రవికుమార్, పీజీ రెడ్డి, సుధాకర్, శంకర్, రాజు, ఓం ప్రకాశ్, సంతోష్‌కుమార్, కల్పన, దివ్య, సురేందర్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

'సర్వేయర్‌పై చర్య తీసుకోండి'

కడెం: మండల సర్వేయర్ ఉమాజీపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పెర్కపల్లెకు చెందిన ఎల్తాపు శ్రీనివాస్, రాజు మంగళవారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల భూమి సర్వే విషయంలో రూ.25 వేలు తీసుకుని తమకు అన్యాయం చేశారన్నారు. సర్వేయర్ డబ్బుల విషయమై కాల్ రికార్డ్‌ను బాధితులు తహసీల్దార్‌కు వినిపించారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ

ఖానాపూర్: మండలంలోని దిలావార్‌పూర్ నుంచి ఖానాపూర్ వరకు ఉన్న తాత్కాలిక రోడ్డు ఇటీవలి వర్షాలకు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరిపె రాజ్‌కుమార్ సొంత డబ్బులు వెచ్చించి రోడ్డుపై మొరం పోయించి మరమ్మతులు చేయించారు. దీంతో మంగళవారం రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. రాసమల్ల అశోక్, దాత్రిక లక్ష్మీరాజం, బోడికె సంతోష్, ఒరగంటి రాజేశ్వర్, పంబాల రాజన్న, వాహిద్, రాజన్న ఉన్నారు.

కంచె వేయించిన ఎంపీడీవో



పాఠశాలలో కంచె వేస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి ప్రాథమిక పాఠశాలలో కూలిన ప్రహరీ వద్ద ఇనుప కంచె ఏర్పాటు చేయించారు ఎంపీడీవో రాధ. రెండు రోజుల కిందట గ్రామంలో పర్యటించిన ఎంపీడీవోకు గ్రామస్తులు ప్రహరీ కూలడంతో పశువులు పాఠశాలలోకి వస్తున్నాయని.. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్పందించిన ఎంపీడీవో రాధ మంగళవారం పాఠశాల ప్రహరీ కూలిన ప్రదేశంలో ఇనుప కంచెను పంచాయతీ సిబ్బందితో ఏర్పాటు చేయించారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

దస్తురాబాద్: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్‌కుమార్ 87 మంది విద్యార్థులను పరీక్షించి.. అవసరమైన వారికి మందులు అందించారు. అనంతరం వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పున్నం చందు, ఆరోగ్యవిస్తరణాధికారి కన్నయ్య, హెల్త్ అసిస్టెంట్ మల్లేశ్ తదితరులు ఉన్నారు.

బాసరలో ట్రాఫిక్ ఆంక్షలు

బాసర: మండల కేంద్రంలో గోదావరి వంతెనపై మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. భారీగా వినాయక ప్రతిమలు నిమజ్జనానికి వస్తున్నందున భైంసా వైపు నుంచి నిజామాబాద్ వెళ్లే వాహనాలు మహారాష్ట్రలోని ధర్మాబాద్ మీదుగా నిజామాబాద్ వెళ్లేలా దారి మళ్లించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సాపూర్(జి): రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ తిరుపతిరెడ్డి సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం డ్రై డే సందర్భంగా పలు వార్డుల్లో పర్యటించారు. ఖాళీ సీసాలు, పాతటైర్లు, కుండీల్లో నిల్వ నీటిని పారబోయించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాపాలన దినోత్సవం

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, గ్రామాల్లో జాతీయజెండా ఎగురవేశారు. భైంసా ప్రభుత్వ ఏరియాపత్రిలో ఎమ్మెల్యే రామారావు పటేల్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ అవినాష్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో కోమల్‌రెడ్డి, ఇతర కార్యాలయాల్లో అధికారులు..ఖానాపూర్, నిర్మల్ మున్సిపల్ కార్యాలయాల్లో చైర్మన్లు చిన్నం సత్యం, ఈశ్వర్ జాతీయ జెండా ఎగురేశారు.

–సాక్షి నెట్‌వర్క్



సోన్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎస్సై గోపి



భైంసాలో జెండావిష్కరణలో ఏఎస్పీ అవినాష్‌కుమార్, పక్కన సీఐ రాజా



లక్ష్మణచాందలో జెండా ఆవిష్కరణలో ఎంపీడీవో రాధ, సిబ్బంది



కుభీర్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో నవనీత్ కుమార్



ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో..



నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో..

ఘనంగా గణేశుడి నిమజ్జనం



ఖానాపూర్‌లో సందడి చేస్తున్న చిన్నారులు



కుభీర్‌లో..



లక్ష్మణచాందలో శోభాయాత్రలో యువకులు

ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన వినాయక మండపాల నిమజ్జన శోభాయాత్ర మంగళవారం ప్రారంభమైంది. ప్రత్యేక పూజల అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, హిందూ ఉత్సవసమితి సభ్యులు, అధికారులతో కలిసి శోభాయాత్ర ప్రారంభించారు. ప్రధాన వీధులగుండా సాగిన శోభాయాత్రలో యువకుల నృత్యాలు అలరించాయి.

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన మహోత్సవానికి తరలించారు. యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

కుంటాల: మండలంలోని ఓలా, కుంటాల, వెంకూర్, లింబా(కె), లింబా(బి), విఠాపూర్ గ్రామాల్లో మంగళవారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఎస్సై సీహెచ్.భాస్కరాచారి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర, గొడిసెరా, లోకేశ్వరం, రాయపూర్‌కాండ్లీ, అబ్దుల్లాపూర్, పిప్రి తదితర గ్రామాల్లో గణేశుడి ప్రతిమలను నిమజ్జనం చేశారు. పంచగుడి సమీపంలోని గోదావరి నదిలో క్రేన్ సాయంతో నిమజ్జనం చేశారు.

మండలంలోని ధర్మోరలో గణేశుడి లడ్డూను గ్రామానికే చెందిన గోనే ధర్మన్న రూ.15 వేలకు దక్కించుకున్నారు. వీడీసీ సభ్యులు మంద లింగన్న, సాయన్న, భోజన్న, నర్సాగౌడ్, సాయారెడ్డి, ప్రసాద్, మందుల గంగన్న, సాయన్న, ఒడ్డెన్న, నవీన్, నరేశ్, సాయన్న, దేవిదాస్ పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంతోపాటు పల్సి, నిగ్వా గ్రామాల్లో పూజలు, అన్నదానం అనంతరం వినాయకుడి ప్రతిమలను నిమజ్జనం చేశారు.

కర్రగణేశుడి లడ్డూ రూ.60వేలు

కుభీర్ విఠలేశ్వర మందిరంలో ప్రతిష్ఠించిన కర్రగణేశుడి లడ్డూను వేలంపాటలో మండల కేంద్రానికే చెందిన సాప పండరి రూ.60వేలకు దక్కించుకున్నారు. పూజల అనంతరం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ లడ్డూను పండరికి అందజేశారు. బీజేపీ నాయకులు బి.విఠల్, వి.నాగేశ్, మోహన్, పి.లింగం, సాయినాథ్ తదితరులు ఉన్నారు.



లోకేశ్వరం: పంచగుడి గోదావరి నదిలో..

పాలజ్ లడ్డూ దక్కించుకున్న ఓలావాసి

కుంటాల: మహారాష్ట్రలోనినాందేడ్ జిల్లా బోకర్ తాలూకా పాలజ్ కర్ర వినాయకుడి లడ్డూకు సోమవారం అర్ధరాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. కుంటాల మండలంలోని ఓలా గ్రామానికి చెందిన నిర్మల్ స్వప్న హాస్పిటల్ వైద్యులు నాలం స్వప్న–శశికాంత్ దంపతులు రూ.1.26లక్షలకు దక్కించుకున్నారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- ఎమ్మెల్యే రామారావ్ పటేల్

భైంసాటౌన్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నర్సింహ కల్యాణ మండపంలో ఆర్యజనని, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి పోషకాహారం తీసుకోవాలని.. తద్వారా బలమైన భారత్ నిర్మాణం సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్య జనని ట్రస్ట్ చైర్‌పర్సన్ అనుపమ శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణంలో తల్లి పాత్ర ముఖ్యమైందని.. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. అనంతరం పలువురు గర్భిణులకు మల్టీగ్రెయిన్ పోషకాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో న్యూట్రిషనిస్టు నిహారిక, యోగా శిక్షకురాలు అనంతలక్ష్మి, పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షురాలు శోభా మంధాని, ఆరోగ్య భారతి సభ్యులు ముష్కం రామకృష్ణాగౌడ్, ఐసీడీఎస్ సీడీపీఓ రాజశ్రీ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



గర్భిణులకు పోషకాహార కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, తదితరులు

ప్రారంభమైన స్వచ్ఛత–హీ–సేవా

- పరిశుభ్రతపై అవగాహన కల్పించిన అధికారులు

నర్సాపూర్(జి): ప్రజలకు శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు స్వచ్ఛత–హీ–సేవా పక్షోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎంపీఓ తిరుపతిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతపై మానవహారంగా ఏర్పడి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెద్ద హనుమాన్ ఆలయ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మామడ: గ్రామాల్లో 15 రోజులపాటు పరిశుభ్రత, పచ్చనదంపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో గంగాసాగర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛత–హీ–సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మొక్కలు నాటారు. ఈజీఎస్ ఏపీవో శివాజీ, ఐకేపీ ఏపీఎం అరుణ సిబ్బంది పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎంపీడీవో లింబాద్రి ఆధ్వర్యంలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో ఎంఎ రహీం, వైద్యురాలు శృతిరెడ్డి, ఏపీవో గట్టుపల్లి నవీన్, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.



నర్సాపూర్(జి)లో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, పాల్గొన్న గ్రామస్తులు

భైంసారూరల్: స్వచ్ఛత హీ సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ఎంపీవో మోజం హుస్సేన్ అన్నారు. మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో ఆయన పర్యటించారు. 15 రోజులు పారిశుద్ధ్యం, హరితహారం చేపట్టాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యదర్శి గాయత్రి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకట్‌రావ్, గణపతి, రమేశ్, వసంత, ఎల్లన్న, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని బోరిగాం, ముద్గల్ గ్రామాల్లో పంచాయతీ అధికారులు మొక్కలు నాటారు. కార్యదర్శులు పద్మ, ఆనంద్, మాజీ సర్పంచ్‌లు అమృతమురళి, లక్ష్మణ్, భోజన్న, మాజీ ఎంపీటీసీ జ్యోతి దేవన్న, భోజన్న తదితరులున్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



నిర్మల్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

బాసర: మండలకేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు కిశోర్ దేశాయ్, మాజీ సర్పంచ్ సతీశ్‌రావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్ పటేల్, పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్ పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రసూతి ఆస్పత్రిలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి, రావుల రాంనాథ్, మెడిసమ్మె రాజు, నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రధాని జన్మదిన వేడుకల్లో రావుల రాంనాథ్, అంజుకుమార్‌రెడ్డి, అయ్యన్నగారి భూమయ్య, కమల్ నయన్, మెడిసెమ్మ రాజు, అరవింద్, విలాస్, మంగ, శ్రావణ్‌రెడ్డి, సాగర్, భాస్కర్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరులో ప్రధాని జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, బీజేపీ మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, లక్ష్మణ్ పటేల్, దత్తు రజనీకాంత్, వంశీకృష్ణ, రాకేశ్, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్నులు, నోట్‌బుక్‌లు పంపిణీ

ఖానాపూర్: ప్రధాని జన్మదినం సందర్భంగా మండలంలోని గోసంపల్లెలో బీజేపీ నాయకులు విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు టేకు ప్రకాశ్, అమంద రాజ్‌కుమార్, వొడ్నాల రాజేశ్వర్, కాలేరి రాజేందర్, విలాస్, నేరెళ్ల రాజేందర్, రమేశ్ ఉన్నారు.

'అమరుల త్యాగాలను వక్రీకరించొద్దు'



నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

ఖానాపూర్: రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూతన్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నాగెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 28, 29 తేదీల్లో నిర్మల్‌లో జరిగే సీపీఎం జిల్లా మూడో మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. సురేశ్, తిరుపతి, గంగామణి, వాణి, త్రివేణి, భాగ్యలక్ష్మి తదితరులు

'ముమ్మాటికీ విద్రోహ దినమే'

ఖానాపూర్: బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అమరవీరుల త్యాగాలను విలీనం, విమోచనం అని వక్రీకరిస్తున్నారని.. సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ అన్నారు. పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. దుర్గం లింగన్న, సత్తన్న, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్ తాపీ మేస్త్రి సంఘభవనంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. నైజాం నిరంకుశ పాలన అంతమై నయా దోపిడీ సాగుతుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్‌ఆర్ ఉపాలి అన్నారు. కదుకుంట్ల రవి, అంకం శంకర్, భీమేశ్, రాజేశ్వర్, రాజన్న, రమేశ్ ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



కడెంలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోశెట్టి, హరీశ్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే సెప్టెంబర్ 17ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. నాయిని సంతోష్, చిలుకూరి గిరి, పుప్పాల ఉపేందర్, ఎనుముల స్వామి, కొండవేని రమేశ్, పిట్టల భూమన్న, గోపాల్‌రెడ్డి, ఎనగందుల రవి, అనిల్‌రావు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ జెండా ఎగురువేశారు. అనంతరం ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రమణారెడ్డి, గంగాధర్, రవీందర్‌గౌడ్, నాగేశ్, తిరుమల్, శ్రీరాం, భీమన్న, తదితరులున్నారు.

ముధోల్: మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విమోచన దినోత్సవం నిర్వహించారు. మండలాధ్యక్షుడు పోతన్న, రమేశ్, భూమేశ్ పోతన్న పాల్గొన్నారు.

తెలంగాణతల్లికి క్షీరాభిషేకం



ఖానాపూర్‌లో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్: హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం ఎదుట తెలంగాణతల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.రాజగంగన్న, నారాయణరావు, రాజు, వాల్‌సింగ్, రాజన్న, ప్రదీప్, శ్రావణ్, సుమన్, గోపాల్, దివాకర్, అమర్‌సింగ్, మహిపాల్, శ్రీకాంత్, తిరుమలేశ్, అజయ్ ఉన్నారు.

పెంబి: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో శంకర్, మహేందర్, రమేశ్, నరేందర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి అఖిలపక్షం నాయకులు క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, గుద్దేటి నర్సయ్య, లక్ష్మణ్ పటేల్, చౌహాన్ సాయి, వంశీకృష్ణ, రజినీకాంత్, దత్తు, దిగంబర్ పటేల్, రాకేశ్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



ఖానాపూర్‌లో పూజలు చేస్తున్న స్వర్ణకారులు

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో మంగళవారం స్వర్ణకారులసంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కడార్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి బిక్కునూరి ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. సత్తన్న, ప్రకాశ్, గంగాధర్, భూమన్న, లచ్చన్న, లక్ష్మీనారాయణ, కిరణ్, శ్రీనివాస్ ఉన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఎస్సై సీహెచ్.భాస్కరాచారి విశ్వకర్మ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని సోఫీనగర్ కాలనీలో భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ కల్యాణంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కుంభ హారతితో వారికి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

భైంసాటౌన్: పట్టణంలోని స్వర్ణకార సంఘ భవనంలో పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. బెజ్జంకి రవి, రంగు శ్రీనివాస్, వంగల రాజు, రాములు, పాలకొండ శ్రీనివాస్, రవి ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. వానల్‌పాడ్, వాటోలి, తిమ్మాపూర్ గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, నాయకులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కందగిరి నరేందర్, కోశాధికారి శ్రీధర్, కార్యదర్శి అనంతుల నవీన్, సభ్యులు పాల్గొన్నారు.



భైంసాటౌన్ : వేడుకలో ఎమ్మెల్యే రామారావు



కుంటాలలో పూజలు చేస్తున్న ఎస్సై, సభ్యులు

రాజయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

ఖానాపూర్: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో రాజయ్యను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ మర్యాద పూర్వకంగా కలిశారు.

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రాజయ్యను మండలంలోని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు ఈటెల శ్రీనివాస్, రాజేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, నారాయణ, బిట్లింగ్ రజినీకాంత్, సమ్మెట రవి, కోమటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.